# మా సమస్యలు పరిష్కరించండి




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 26 ఆగస్టు, | 2025 | పేజీలు : 08

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

## ఉత్సవాల నిర్వాహణకు పకడ్బందిగా ఏర్పాట్లు



**ప్రజాపక్షం/జనగామ:**ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సూచించారు. ఈ నెల 27 నుండి సెప్టెంబర్ 6 వరకు 11 రోజుల పాటు ఉత్సవాహ నిర్వాహణ కోసం పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలన్నారు. గణేష్ ఉత్సవాలపై సోమవారం అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్, పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్‌తోకలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్‌లు సంబందిత అధికారులతో సమావేశాలు నిర్వయించాలన్నారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులు బారికేట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ చేయాలని, మత్స్యశాఖ అధ్వర్యంలో గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకులు జరగాలన్నారు. భద్రతా చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేడుకల నిర్వాహన సజావుగా జరిగేలా ఆర్డిఓ, మున్సిపల్ కమీషనర్లర్లు పర్యవేక్షణ చేయానలి, నిమజ్ఞనం చేయు ప్రాంతాల వద్ద పోలీస్ భద్రతను పెంచాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయితీ సిబ్బంది నిమజ్ఞన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బి అధికారులు క్రేన్‌లు ఏర్పాటు చేయాలని, ఇద్దరు డ్రైవర్లు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. నిమజ్ఞనం రోజున గణేష్ విగ్రహాలను నిమజ్ఞన ప్రాంతాలకు తరలించే వాహనాల పర్యవేక్షణ చేపట్టాని, లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులను మూసివేయాలని, అగ్రిమాపక శాఖ తమ వాహనాలతో సిద్దంగా ఉండాలన్నారు. నిమజ్ఞన ప్రాంతాల వద్ద మత్స్యశాఖ 20 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ బదోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. మంటపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలన్నారు. డీజే సౌండ్లను వినియోగించరాదని, ప్రజలు అపోహాలు, వదంతులు నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్యల తలెత్తితే వెంటనే పోలీస్‌ల దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓలు గోపిరాం, డిఎస్ వెంకన్న, డిప్యూటి కలెక్టర్ కొమురయ్య, స్టేషన్‌ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఈఈ స్వరూప, జిల్లా వైద్యాధికారం మల్లికార్జున్‌రావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మట్టి వినాయకులనే పూజించాలి**

మట్టి వినాయకులనే పూజించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వివిధ రంగులతో విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు వినియోగించరాదనానరు. రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరమన్రాను. మట్టి ప్రతిమలను పూచించాలని, సంస్కృతి సాంప్రదాయాలకు పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనానరు. వినాయక చవితి పండగ రోజు పూజకు మట్టి ప్రతిమలను వినియోగిస్తూ పర్వావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలన్రాను. ఈ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/ హనుమకొండ:** ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు.అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫొటో భవన్ ఏర్పాటుకు సహకరిస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ప్రజాపక్షం/భూపాలపల్లి:**ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి నావంతుగా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్స్ లో జరిగిన భూపాలపల్లి జిల్లా ఫొటోగ్రాఫర్స్‌అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే కు పలువురు ఫొటోగ్రాఫర్లు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నూతన కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ కొరకు ఫొటో భవన్ ఏర్పాటుకు సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఫొటోగ్రాఫర్ల కుటుంబ సభ్యుల అభివృద్ధి, సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



## ప్రజావాణికి 51 ఫిర్యాదులు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖ 10, పెన్షన్ 2, ఉపాధి కల్పన 2, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. ఆర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌దారుల సన్నాహక సమావేశం పాల్గొనాలి

**ప్రజాపక్షం / నల్లబెల్లి:** ఈ నెల 28న గీసుగొండ మండలంలోని ఊకల్‌లో జరిగే పెన్షన్‌దారుల సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధు మాదిగ కోరారు . సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో అడహక్ కమిటి అధ్యక్షుడు పరికి రత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ పెన్షన్‌దారుల సమావేశానికి మంద కృష్ణ మాదిగ హాజరు అవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కొలకనూరి నిరంజన్ ,పరికి కోర్నెల్ ,ఈదునూరి విజయ్ ,అరుణ్ ,రవీంధర్ ,అరుణ ,సంపూర్ణ ,రుక్మమ్మ ,ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు .

## వామపక్ష శక్తులతో కలిసి పోటీ చేస్తాం

ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్

**ప్రజాపక్షం/ నల్లబెల్లి:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష శక్తులతో కలిసి పోటీ చేస్తామని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజాసాహెబ్ అన్నారు . సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా ఎండి రాజాసాహెబ్ మాట్లాడుతూ గ్రామల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ,సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు కొనసాగించాలన్నారు . స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయ్యాలని గ్రామ స్థాయిలో అనేక సమస్యలు పేరుకు పోయినాయని చెప్పారు . పార్టీ నాయకులు దామ సాంబయ్య ,మార్త నాగరాజ్ ,మార్త సుధ ,లుతికుమార్ రెడ్డి,శ్రీకాంత్,సంతోష్‌పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్ లో మట్టి గణపతుల ప్రదర్శన

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నేపల్లి బాలాజీ టెక్నోస్కూల్ లో పర్యావరణ హిత మట్టి వినాయకులను పూజించాలనే ఉద్దేశముతో విద్యార్థులచే నాలుగు వందల మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినము ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో హిందువులు భక్తిశ్రద్ధలతో ఆనందంగా, కోలాహలంగా జరుపుకునే అతి పెద్ద పండుగ. ఆ పండగ రోజున రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వినియోగించడం వల్ల కుంటలు, చెరువులు, నదులు, సరస్సులు మరెన్నో జలాశయాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయని, పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని, నీటిలో నివసించే ప్రాణులు చనిపోతున్నాయని, అందువల్ల పర్యావరణ హిత మట్టి వినాయకులను వినియోగించాలన్నారు. మట్టి గణపతిని పూజిస్తే శుభప్రదంగా ఉంటుందని తెలిపారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మట్టి వినాయకులను ఆకర్షణీయంగా, అందంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, ప్రదీప్, క్రాంతి కుమార్, భవాని చందు, రమేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**ప్రజాపక్షం /మహబూబాబాద్:** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, పోస్టర్ ఆవిష్కరించి, కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని, కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని, కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓబీసీల ఆరాధ్యుడు బీపీ మండల్

కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఓబీసీల ఆరాధ్యుడు బీపీ మండల్ అని ఆయన ఆశయాలను సాధించాలని కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు అన్నారు. వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వేడుకలను ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సందర్ రాజు మాట్లాడుతూ 80వ దశకంలోనే బీపీ మండల్ బీసీలు ఉన్నతంగా ఎదగడానికి సుమారు 40 ప్రతిపాదనలను తన కమిషన్ ద్వారా సమర్పించారని, కానీ వాటిలో కేవలం ఒకటి మాత్రమే అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదటి నుంచి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదని, కాబట్టి బీసీలందరూ రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఏకమై తమ జాతి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో మహిళలు, యువత భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కత్తి వెంకట స్వామి మండల్ సేవలను, వారి కృషిని వివరించారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు చిర్రా రాజు, బోనగని యాదగిరి గౌడ్, డాక్టర్ విజయలక్ష్మి , తాడిశెట్టి క్రాంతి కుమార్, వాద్నాల నరేందర్, పాక ఓం ప్రకాష్, మౌనిక తదితరులు మండల్ సేవలను స్మరించుకొని, బీసీల ఉన్నతికి అవసరమైన మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షత వహించారు. వొడితెల రాము కార్యక్రమం ముగింపు నివేదికను అందించారు.



## యూరియా సరఫరాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల భిన్న ప్రకటనలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరా చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం భిన్నమైన ప్రకటనలు చేస్తున్నాయని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ సెంటర్లో రైతులు పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించిన సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, బాధ్యతగల అధికారులు కలెక్టర్లు సైతం తెలంగాణలో సరిపోయినంత యూరియా ఉన్నదని ఎలాంటి ఆందోళన వద్దని ఒక పక్క ప్రకటనలు చేస్తున్నారని, మరోపక్క, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కేంద్రం మెడలు వంచి యూరియా తీసేస్తామని నిత్యం టీవీలలో పత్రికలలో అంటున్నారని, ఇది రైతన్నలకు అయోమయంగా ఉందని, తల్లి బిడ్డలు కలిసి అల్లుని కాళ్లు విరగకొట్టారు అనే సామెతగ ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరు .వారి చేతగానితనాన్ని ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ మధ్యలో రైతన్నల ఉసురుతీస్తున్నారని, ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ యాదవ్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి సంగని సూరయ్య, గుంటుక సోమయ్య, ఈదునూరి యాకయ్య, ఇదునూరి వెంకన్న, మాదాను రవి, కొణిజేటి బిక్షపతి, కారింగుల సురేష్, లావుడియా హరికిషన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం తగదు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 34, హెల్త్ సానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 01, టౌన్ ప్లానింగ్ 45, నీటి సరఫరా 02, మొత్తం 88 ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా॥ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్‌లు మహేందర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, హెచ్ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లో వినతి ఇచ్చిన రేషన్ డీలర్స్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సోమవారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు ధరావత్ మోహన్ నాయక్ సూచన ప్రకారం ఖిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి మంద శ్రీవాణి మహేందర్ గారి ఆధ్వర్యంలో గత 3 నెలల రాష్ట్ర కమీషన్ మరియు 5 నెలల సెంట్రల్ కమీషన్ డబ్బులు, రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు చెల్లింపు ఆగిన క్రమంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్" లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషన్ డబ్బులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందు పరిచిన విధంగా రేషన్ డీలర్లకు కమీషన్ 300/ పెంపు మరియు 5000/ గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద శ్రీవాణి మహేందర్, నెక్కొండ మండల అధ్యక్షులు వెంకట నారాయణ, గీసుకొండ మండల అధ్యక్షులు శంకర్ రావు, వరంగల్ మండలము గజ్జి గోవర్ధన్, రేషన్ డీలర్లు నూనె శంకర్, నారాయణ రెడ్డి, సాంబయ్య, మనోజ్ కుమార్, కోరె కుమార్, దత్తాద్రి పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గుర్తించండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని ఆస్తులు ప్రాణాలను కోల్పోయిన వారు మరెందరో ఉన్నారని వారందరినీ అక్కున చేర్చుకుని న్యాయం చేస్తానని చెప్పిన ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఏమి చేయలేకపోయాడని, మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ప్రతిపక్ష నాయకులు హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ సమావేశాల్లో సైతం హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అధికారంలోకి వచ్చినా గాని ఆ దిశగా అడుగులు వేసిన దాఖలాలు లేవంటూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ అన్నారు. నెక్కొండ మండలంలో ఉద్యమకారులతో రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులో వారి వినతిని వివరిస్తూ పోస్ట్ కార్డులు రాహుల్ గాంధీకి పంపించిన ఉద్యమకారులు, అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి ఇంటి స్థలాలు పెన్షన్ కల్పిస్తూ ఉద్యమకారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని తెలిపి ఇప్పుడు మాట మరవడం ఎంతవరకు సమంజసం అని వారు పత్రిక ముఖంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగని రాజేశ్వర్, దొనికి రవి, యాదగిరి, పరకాల బిక్షం,సదానందం, కొమాల్ రెడ్డి, కోరుకొండ యాకయ్య, పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మట్టి గణపతులనే పూజిద్దామని, పర్యావరణాన్ని పరి రక్షిద్దామని వన ప్రేమి గోకా రామస్వామి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనల్ని దేవుడు పుట్టిస్తే మనం భగవంతుడిని పుట్టించే ఒక మహా పండుగ వినాయక చవితి అని అన్నారు. పార్వతీ మట్టి గణపతిని చేసి ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఒక మహా పండుగ వినాయక చవితి అని మనము సహితం మట్టి గణపతులను చేసి పూజిద్దామని, నవ రాత్రి ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకుందామన్నారు. గణనాధున్ని ఎత్తుతో కాకుండా భక్తితో పూజిద్దామన్నారు. ధ్వనితో, రంగులతో వాతావరణాన్ని కలుషితం చేయకుండా జాగ్రత్తలు పాటిద్దామన్నారు. నీటి కాలుష్యం, ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యలకు దూరంగా ఉండి మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు.

## మినీ స్టేడియంలో హెల్త్ క్యాంప్




**ప్రజాపక్షం/నర్సంపేట :** జాతీయ క్రీడా దినోత్సవం ఉత్సవాలలో భాగంగా తెలంగాణ క్రీడా శాఖ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన,క్రీడల అధికారిని టివిఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో మినీ స్టేడియం సోమవారం ఉదయం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండి నర్సయ్య గౌడ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, డాక్టర్ సాధిక్, కబడ్డీ ఇంచార్జ్ కోచ్ యాట రవికుమార్, రెజ్లింగ్ ఇన్‌చార్జ్ కోచ్ మహేష్, కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి క్యాడేట్స్ ఎంపిక



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో 202526 సంవత్సరానికి గాను సెలక్షన్ నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎన్‌సిసి క్యాడేట్స్ గా ఎంపిక చేయడం జరిగిందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ రాజీరు ఆధ్వర్యంలో ఎన్‌సిసి ఉన్నత స్థాయికి వెళ్తుందని, విద్యార్థులలో క్రమశిక్షణ, యూనిటీ, పోటీ తత్వాన్ని పెంచి మంచి లక్షణాలు పెంపొందేలా ఎన్‌సిసి కృషి చేస్తుందని, అందుకే పోటీ కూడా భారీగా ఉందని అందుకే 20 ఖాళీలకు దాదాపు 80 మంది విద్యార్థులు పోటీపడ్డారని తెలియజేశారు. సెలక్షన్ కోసం వచ్చిన ఆర్మీ ఆఫీసర్లు శేష్ నారాయణ్, దిలీప్ పటేల్, విద్యార్థులచేత రన్నింగ్, ఎత్తు, బరువు, పుష్యప్, మెడికల్ ఎగ్జామ్స్ నిర్వహించి, రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎన్నికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి భవిష్యత్తులో ఉన్నత విద్యలో ఉద్యోగ అవకాశాలలో ఈ ఎన్‌సిసి సర్టిఫికెట్ ఎంత ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్ డాక్టర్ రాజీరు,రజిత, డాక్టర్ రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, పిడి రమేష్ , మాధవి, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బోధన అభ్యాసన సామాగ్రి ప్రదర్శన



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన జరిగింది.ఈ మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 30 మంది ఉపాధ్యాయులు 30 బోధన అభ్యసన సామాగ్రి టిఎల్ఎం ప్రదర్శనకు తీసుకురావడం జరిగింది.ఈసందర్భంగా తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించినటువంటి బోధన అభ్యాసన సామాగ్రి ఈ మేళకు తీసుకోచ్చారు.ఇందులో అత్యుత్తమ ఎగ్జిబిట్లను 10 జిల్లా స్థాయిలో ఈ నెల 26 న అనంతరం మోడల్ స్కూల్ లో జరిగే పోటీలకు ఎంపిక చేస్తారు.ఈకార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సత్యనారాయణ బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత ప్రారంభించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆసక్తియత్రికించడం జరిగింది ఈకార్యక్రమంలో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ‘ధర్తి అభజన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్’ లబ్ధిని చివరి ఆదివాసీ వరకు చేరేలా కృషి



**ప్రజాపక్షం/ములుగు:**ధర్తి అభ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ లబ్దిని చివరి ఆదివాసీ వరకు చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆది కర్మ యోగ అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని గిరిజనులందరిని అభివృద్ధి చేయాలని సంకల్పించిందని, అందులో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా 7 డిపార్ట్‌మెంట్ల నుండి రాష్ట్ర స్థాయి శిక్షణ పంపించడం జరిగిందని, జిల్లా మాస్టర్ ట్రైనర్స్‌తో జిల్లా ఉన్నత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సంపూర్ణమైన ప్రభావంతమైన మార్పుల కోసం ప్రభుత్వ ప్రయత్నాలను ఏకకృతం చేసి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరింపజేయడంలో భాగంగా 17 శాఖలపరమైన మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 సృజనాత్మకతలను ముఖ్యంగా మౌళిక వసతులు ఆరోగ్య, విద్య జీవన ఉపాధి కల్పించడం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్, జి సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనర్లు, సంబంధించి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**బిజెపి ఖానాపూర్ మండలాధ్యక్షుడు రాధారపు అశోక్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నూతన రెస్టారెంట్ ను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గూడూరు సందీప్, చెన్నారావుపేట మండలాధ్యక్షుడు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఝల్లీ మధు, మండల మాజీ అధ్యక్షులు ఆబోత్ రాజు, సీనియర్ నాయకులు కుంభం కోమల్‌రెడ్డి, యాక సాయన్న, ప్రధాన కార్యదర్శి కల కోటి సహదేవ్, అచ్చ దయాకర్, తాళ్లపెల్లి రాము, మురహరి విజయ్, కిసరి సాంబరాజు, పల్లకొండ శ్రీను, జూలూరి మనీష్, బానోత్ రమేష్, మహ్మద్ ఖలీల్, గట్ల సాయి, బానోత్ నరేష్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/ములుగు:**ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ మార్గాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ములుగు క్లస్టర్, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో యూత్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ములుగు జిల్లా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ జాకారంలో విద్యార్థిని, విద్యార్థులకు 5కె రెడ్ మారథాన్‌ను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థిని, విద్యార్థులు క్రియాశీలంగా పాల్గొనాలని, గోప్యతను వీడి హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై చర్చించాలనే ఈ కార్యక్రమానికి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్‌ఐవి, ఎయిడ్ర్ కంట్రోల్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ వెంకటేశ్వరరెడ్డి, దిశ సిపిఎం, డిఎండిఓ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ రాములు, ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, నర్సింగ్ కాలేజ్ హెల్త్ ఎడ్యూకేటర్ సుజాత, ఆరోగ్య కార్యకర్త, ఎన్‌జివో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వేపచెట్టు తండా గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఖానాపూర్:**నర్సంపేట మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం వేపచెట్టు తండా తాజా మాజీ సర్పంచ్ భూక్య పద్మ వెంకన్నల ఆధ్వర్యంలో మండలంలోని వేపచెట్టు తండా గ్రామ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా తేజావత్ రెడ్డి నాయక్‌ను, గౌరవ అధ్యక్షులుగా ధరావత్ బిచ్చ నాయక్, బానోత్ బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ శంకర్, ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్, ఉపాధ్యక్షులుగా ధరావత్ హేమ, భూక్య లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా భూక్య శంకర్, గుగులోత్ సంతోష్, అధికార ప్రతినిధులుగా బాధావత్ కిషన్, భూక్య రమేష్, ఎస్‌టి సెల్ అధ్యక్షుడిగా మూడు నాజి, రైతు కమిటీ అధ్యక్షుడిగా జగన్, ప్రధాన కార్యదర్శిగా మూడు లక్ష్మణ్, బానోత్ హేమ, జాటోత్ ఈరు, బానోత్ ఈరు, భూక్య వెంకన్న, బెజవాడ, తేజావత్ బద్దులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి రూ.30వేల ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్‌రెడ్డి సోమవారం రజక కులస్థులు మామిడాల ప్రభాకర్, లక్ష్మణ్, చెన్నయ్య, దుర్గాప్రసాద్, మహేష్, బిక్షపతి, పర్శయ్య, సిద్దులుకు రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని కేశిరెడ్డిపల్లిలో తనవంతుగా సహాయం చేశానన్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పడతానన్నారు.

## సిపిఐకి సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**ప్రజాపక్షం/ మరిపెడ:**సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ మరిపెడ మండలం సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షత సిపిఐ మరిపెడ మండల సమితి తరపున సుధాకర్ రెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ ఏ వై ఎస్ ఎఫ్ నుండి అంచలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి పేదల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలపై గల మెచ్చిన నేత మృతి ఈ లోకానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలకు సిపిఐ పార్టీకి తీరనిలోటని సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ఆయన యొక్క లక్ష్యాలను సిపిఐ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. కార్యక్రమంలోఏఐటీయూసీ నాయకులు నారాయణ అంజి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య సురావరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపంప్రకటించా రు.

## కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:**ఇరువర్గాలను సమన్వయ పరిచి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వి పి సూర్య చంద్రకళ అన్నారు. ములుగు జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ నుండి మధ్యవర్తిత్వ శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వి పి సూర్య చంద్రకళ అభినందించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కేసుల్లోని ఇరువర్గాలను సమన్వయపరిచి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్యలాల్, శిక్షణ పొందిన న్యాయవాదులు రంగోజు బిక్షపతి, దామల్ల సుధాకర్, కొండి రవీందర్, మేకల మానస, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో అవకతవకలు

**ప్రజాపక్షం / వేలేరు :**తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వేలేరు మండలంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన వారికి కెటాయించడంలో విఫలమయ్యారని మాజీమంత్రి గుండె విజయ రామారావు అన్నారు.సోమవారం వేలేరు మండలతహశీల్దార్ హెచ్ కోమికి బిజెపి వేలేరు మండల అధ్యక్షుడు కాత్రేవుల రాజుయాదవ్ ఆధ్వర్యంలో మాజీమంత్రి గుండె విజయరామారావు ముఖ్యఅథిధిగా హాజరై వినతి పత్రం సమర్పించారు.ఈసంధర్భంగా విజయ రామారావు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన అర్హులకే చెందాలనే ఉద్దేశంతోనే ప్రవేషపెట్టడం జరిగింది కానీకేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తమకు అనుకూలమైనవారికి మాత్రమే కెటాయించారని,అలాగే కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సరఫరాచేయడం జరుగుతోంది అదిసకాలంలో అందించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,దేవాదుల ప్రాజెక్టులోని పిల్ల కాలువద్వారా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని,సీజనల్ వ్యాదులకు గురైన వారికి చికిత్స అందించాలని అలాగే రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలను గుర్తించి అర్హులైన వారికి మాత్రమే కెటాయించాలని కోరారు.కార్యక్రమంలో వేలేరు మండల బిజెపి అధ్యక్షుడు కాత్రేవుల రాజుయాదవ్,కీర్తి సురేష్,రుద్రోజు రాజు,మారుపాక కోటి,కూరపాటి శ్రీనివాస్,మరావత్ రాజు,కనకాచారి,కత్తి ప్రశాంత్,నీలం సాంబరాజు,మాలోతు అంజన్న,సార సతీష్,సుంచు రవి,కంకణాల అనిల్,శ్రీకాంత్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన టి శ్రీనివాస్ సోమవారం ఎ మ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అ ందరికీ అండగా ఉంటానని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కో సం అందరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమ ంలో పార్టీ నాయకులు కుమార్, దండయ్య, నర స్యయ్య,సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను తయారు చేయించడం అభినందనీయం: ఎంఇఒ నర్సయ్య

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వాతావరణం కలుషితం కాకుండా మట్టి వినాయకులను తయారుచేసి అందించడం అభినందనీయమని ఎంఈవో పోతు గంటి నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, సుధా టెక్నో స్కూల్ సంయుక్తంగా తయారుచేస్తున్న మట్టి వినాయకులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిర క్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదప డుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నో స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపల్, ఐవీఎఫ్ జిల్లా కోశాధి కారి విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు దిలీప్, శరత్, సురేష్, నరేష్, విజయ్, సతీష్, విజయ, సదాలక్ష్మి, శైలజ, మమత, అనిత, శిరీష, మౌనిక, రమ్య, నిర్మల, తదితరులతోపాటు ఐవీ ఎఫ్ మండల బాధ్యులు సోమన్న, వెంకటేశ్వర్లు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## లింగాకర్షణ బుట్టల పంపిణీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పత్తి పంటలో గులాబి రంగు పురుగుల నివారణకు పంట నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగపడుతాయని మారి సంస్థ పీయూ మేనేజర్ వెంకటేశ్వర్లు, జీవీఎవో అధికారి రీవా అన్నారు. సోమవారం మండలంలోని ముత్తారం గ్రామంలో రైతులకు పత్తి పంటలో గులాబి రంగు పురుగు నివారణ, నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లూయిస్ డ్రెఫస్ కంపెనీ ఆధ్వర్యంలో మోడర్న్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా బెటర్ కాటన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పత్తి పంటలో గులాబి రంగు పురు గులు అరికట్టడానికి రసాయనాలు వాడకుండా ఒక ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మానస భాస్కర్, చెన్నూరు రైతులు, సంస్థ ప్రతిని ధులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఓబీసీ రిజర్వేషన్ల పితామ హుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ (బీపీ మండల్) జయంతిని పురస్కరించుకుని సోమ వారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా బీపీ మండల్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్య క్షుడు శ్రీనివాస్, నాయకులు కృష్ణమూర్తి, వెంకన్న, వెంకన్న, పాండు, కృష్ణ, సత్యనారా యణ, నాగయ్య, యాకయ్య, సలీం, లింగయ్య, సాంబయ్య, భిక్షపతి, సంపత్, వెంకన్న, యుగం ధర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ తనిఖీ చేసిన అధికారులు

### నానో యూరియా వాడకంపై అవగాహన పెంచుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘంను జిల్లా వ్యవ సాయ అధికారిని విజయనిర్మల, సహా వ్యవసాయ సంచాలకులు వి.విజయ్‌చంద్రలు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి నానో యూరి యాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల మాట్లాడుతూ నానో యూరియా పంటలకు తక్షణ శక్తి నిస్తుందన్నారు. నానో యూరియాలో ఉన్న నత్రజని మొక్కలకు త్వరగా అందుతుందని, పచ్చదనం, ఆకుల పెరుగుదల మెరుగవుతుందన్నారు. తక్కువ ఖర్చు, ఒక్క లీటర్ నానో యూరియా 45కిలోల సాధారణ యూరియాకు సమానమని తెలిపారు. సహ వ్యవ సాయ సంచాలకులు విజయచంద్ర మాట్లాడుతూ పర్యావరణానికి నానో యూరియా మేలు చేస్తుంద న్నారు. నేల, నీరు కాలుష్యం తగ్గుతుందని, సులభ మైన వాడకమని, స్ప్రే రూపంలో పిచికారి చేయాల న్నారు. పంటలకు సులభంగా పడుతుందన్నారు. ఎరువు మోసుకెళ్లే కష్టం తగ్గుతుందని, మొదటి దఫా ఎరువులు వేసిన రైతులు రెండవ దఫా ఎరువుగా నానో యూరియాను వాడాలన్నారు. తహశీల్దార్ డి.శ్రీని వాస్, మండల వ్యవసాయ అధికారి డి.రాంనర్సయ్య, ఎస్ఐ శివరామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆమని, జమున, మానస, దీపిక, వినయ్‌వర్మ, భరత్ చంద్ర, సొసైటీ సీఈఓ వెలుగు మురళి, సొసైటీ సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యం



**ప్రజాపక్షం/తొర్రూరు :** టిఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యమని ఎంఇఒమహం కాళి బుచ్చయ్య అన్నా రు. డివిజన్ కేంద్రం లోని నితిన్ భవన్‌లో విద్యాశాఖ ఆధ్వ ర్యంలో టీఎల్ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరి యల్స్) మేళాను నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యా ర్థులకు సులువుగా బోధించేందుకు ఉపాధ్యా యులు కృత్యాలను రూపొందించారు. 103 ఎగ్జిబిట్లు మేళాలో ప్రదర్శించారు. పది ఉత్తమ బోధనోపకరణా లను జిల్లాస్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బోధనోపకర ణాలతో విద్యార్థులకు బోధిస్తే మరిచిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంపొందిం చడంలో భాగంగా టీఎల్ఎం మేళాను ప్రభుత్వం చేప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మినారాయణ, గెజిటెడ్ హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, తండ ప్రభాకర్, రిసోర్స్ పర్స న్లు దర్గా హుస్సేన్, బాలునాయక్, యాకయ్య, ముత్తి లింగం, అశోక్‌కుమార్, సంధ్య, కృష్ణ, రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయంలో నూతన అర్చక బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపా లపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళే శ్వరం ఆలయం లో సోమవారం నూత నంగా ఆలయ అర్చకులుగా ఎంపికైన నలు గురు అభ్యర్థులు ఆలయ అర్చక బాధ్యతలు స్వీకరించారు. కాళేశ్వరం దేవస్థానంలో అలయ అర్చక నియామకాలకు గత నెల 22న హైదరాబాద్ కమిషనర్ కార్యాల యంలో నిర్వహించిన రాత మరియు మౌఖిక పరీక్షల్లో ఎంపికైన నలుగురు అభ్య ర్థులు సంగంభట్ల విజయ్ కుమార్, రావుల రాజకు మార్,త్రిపురారి శ్రావణ్ కుమార్, కాకిరాల పవన్ శర్మ లకు దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ అనుమతి ఉత్తర్వుల మేరకు సోమవారం ఆలయ ఈఓ మహేష్ సమక్షంలో జాయినింగ్ రిపోర్ట్ సమర్పించి కొత్తగా ఆలయ అర్చక విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ముఖ్య ఉప అర్చకులు ఫణీంద్ర శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల కృషి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజావాణిలో 53 దరఖాస్తులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**ప్రజావాణి కార్యక్ర మంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధి కారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడి ఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా వాణిలో ప్రజలు వివిధ సమస్యలతో ప్రజలు 53 దర ఖాస్తులు అందచేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందచేసిన వినతులను పారదర్శకంగా పరిష్కరించడా నికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించి వచ్చిన దర ఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవ ధిలో పరిష్కరించి నివేదిక అందచే యాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన 53 దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బెన్షలోమ్

**ప్రజాపక్షం /జనగామ:** జనగామ జిల్లా అదనపు కలెక్టర్‌గా (రె వెన్యూ) బదిలీపై వచ్చిన బెన్షలోమ్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌ను మర్యాదపూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. జనగామ జిల్లాలో రెవెన్యూ పరమైన అంశాలపై కాసేపు చర్చించారు.

## బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌కు అభినందనలు



**ప్రజాపక్షం / జనగామ:** జనగామ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న రోహిత్‌సింగ్‌కు సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌ను రోహిత్‌సింగ్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. పూలబొకేనే అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసిన రోహిత్‌సింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూశారని, ప్రజలు ఏ సమస్యపై వచ్చినా దానిని క్షుణంగా పరిశీలించి పరిష్కరించేవారన్నారు. అదనపు కలెక్టర్‌ను కలిసి అభి నందించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి ఆహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, పొత్క నూరి ఉపేందర్, బోడ నరేందర్, ఎండి అజారుద్దీన్,, పందిళ్ల కళ్యాణి పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో డిజె వాడొద్దు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంటపాల వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడ కూడా డిజె వాడకూడదని, డిజె నిషేధించడం జరిగిందని ఎస్ఐ సృజన్ కుమార్ హెచ్చరించారు. సోమవారం డిజె ఆపరేటర్లు అందరికీ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ సృజన్‌కుమార్‌డిజె నిర్వాహకులకు తగు సూచ నలు చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు, డిజె ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కూనూరు బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** ఈనెల 23, 24వ తేదీలలో కొమురం భీం జిల్లా గోలేటి నందు రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల విభాగంలో క్రీడలను నిర్వహించగా వరంగల్ పురుషు ల జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, మహిళా జట్టు ద్వితీయ స్థా నం కైవసం చేసుకోగా కూనూరు పాఠశాల నుండి పూజశ్రీ, రిషిత లు వరంగల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరిగింది. హెచ్ఎం మహ్మద్ పర్వాజ్, సీనియర్ ఉపాధ్యాయులు రామమూ ర్తి, ఉపా ధ్యాయ బృందం విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్‌లను శాలువా, బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## జిల్లా ఆర్గనైజర్ లక్ష్మణ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జిల్లా ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలకుర్తికి చెందిన జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓంసాయిగార్డెన్స్‌లో జనగామ జిల్లా ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్య క్షుడు లింగమూర్తి, సంఘం బాధ్యులు రవీందర్, మాధవరెడ్డి, రాము, రాంబాబు, రాజు, నరేష్, బాబు, శ్రీనివాస్, పాషా, సంజయ్, ప్రదీప్, శ్రీనివాస్, రాకేష్, సంతోష్, సోమన్న, మహేష్, సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజు సతీష్

సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా




**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ వార్డు శాఖా సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 25వ వార్డు ఇంచార్జ్ సతీష్ మాట్లాడుతూ, 25వ వార్డులో మంచినీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటి విడుదల సమయాన్ని పెంచాలని కోరారు. పరిశుభ్ర మైన నీరును విడుదల చేయాలని, కాలనీలో అంతర్గత రోడ్లను నిర్మించాలన్నారు. సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని, 6 ఇంక్లైన్ గని గోడకు సింగరేణి స్కూల్ గోడకు మధ్యలో ఉన్న రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఆ రహదారి మొత్తం డంపింగ్ యార్డ్ ల తయారైన పరిస్థితి కనపడుతుందన్నారు. దీని మూలాన కార్మికులు స్కూలుకు పోయే పిల్లలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపల్ అధికారులు తక్షణమే ఆ రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరారు.అంతేకాకుండా వార్డులో వీధి దీపాలు వెలగడం లేదని అడిగితే టెండర్ అయిపోయిందని సమాధానం గత రెండు నెలలుగా చెబుతున్నారని ఇకనైనా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలతో సతమతమవుతున్న కాలనీ ప్రజలను మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, డిహెచ్‌పిఎస్ జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య, 25 వ వార్డు మహిళా నాయకురాలు పల్లెల రజిత, పెద్దమాముల సంధ్య, క్యాత రాజు అనూష, పోతుగంటి స్వప్న, గుండేటి శివకుమార్, బిల్ సింగ్, మట్టి కృష్ణ, తోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్ఐ టీవీఆర్ సూరి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు అదే విధంగా గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని ఎస్ఐ టీవిఆర్ సూరి కోరారు.

# అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి సంఘం ఏర్పాటు

**ప్రజాపక్షం/మంగపేట:**హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశంలోనే అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి అనే నూతన సంఘాన్ని సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్ ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం సిబ్బందిలను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులందరూ కలిసి రాష్ట్ర కమిటీని ఘనంగా సత్కరించారు.

## ఫొటోగ్రాఫర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మండల ఫోటో గ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్లోని ఓ హాల్లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది. రేగొండ మం డల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకే ష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షుడు , మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# మార్క్సిస్టు మేధావి సురవరం మరణం తీరని లోటు

సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**ప్రజాపక్షం/కాజీపేట :** కమ్యూనిస్టు క్రమశిక్షణ మారు పేరుగా దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మించిన మహానేత, గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. సిపిఐ కాజీపేట మండల సమితి ఆధ్వర్యంలో మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన కాజీపేట మండలంలోని మడికొండ చౌరస్తా వద్ద సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించి ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సమర శీలఉద్యమాలు నిర్వహించారని, విద్యార్థి సంఘం జాతీయ నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముందుండి విద్యుత్ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. పేదల ఇండ్ల స్థలాలు కావాలని, భూ సంస్కరణ అమలు చేయాలని, అంచలంచలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి ఎదిగారని అన్నారు. వారి మరణం దేశంలో ప్రజలకు, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, మునగాల బిక్షపతి, రాసమల్ల దీన, భూక్యా స్వరూప, కుడి స్వామి, బొట్టు బిక్షపతి, మంద సుమన్, స్వామి, మునగాల ఐలయ్య, రాస మల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్ ;**రేషన్ డీలర్ల కమీషన్ వెం టనే విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘ ం మండల అధ్యక్షుడు కొండ య్య ఆధ్వర్యంలో సోమవా రం మండలకేంద్రంలోని త హసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామారావుకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్ల కమీషన్ పెండింగలో ఉందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేరువేరుగా కమీషన్ ఇస్తామంటూ ఐదు నెలలుగా కమీషన్ విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని,మూడు నెలల బాయ్యం ఒకేసారి ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు కమీషన్ అందలేదని అన్నారు.ఐదు నెలలుగా కమీషన్ రాక కుటుంబ పోషణ భారమౌతుందని ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల ఇబ్బందులను గుర్తించి ఐదు నెలల కమీషన్ విడతల వారిగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఎండి అజ్మత్,డీలర్ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తహసీల్దార్ అండాలుకు వినతిపత్రం అందజేసిన బిజెపి శ్రేణులు




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూబిజెపి మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించగా స్థానిక తహశిల్దార్ కార్యాలయానికి చేరుకోగా ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ కుమార్ హాజరై తహసీల్దార్ ఆడెపు అండాలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు అందించాలని, పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, గ్రామాలలో నీటి సౌకర్యం, సీసీ రోడ్ల నిర్మాణం, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, నరసింహచారి, సత్తయ్య, భాస్కర్, రాజు, సంగి రాజు, తిరుపతి, సత్తిరెడ్డి, అన్వేష్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, ఉప్పల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యా సేవలకు నేషనల్ అవార్డ్

**ప్రజాపక్షం/ కాటారం;**ఉత్తమ విద్యా సేవలకు గుర్తింపుగా ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్,జనగామ కృషతలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు అందుకున్నారు.మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు,జనగామ కృషితలు గత రెండు దశాబ్దాలుగా అందిస్తున్న ఉత్తమ విఆద్యా సేవలకు గాను గుర్తింపుగా హదరాబాద్‌లో నిర్వహించిన ఎడ్యుటెక్ ఎక్స్‌పో 2025 కార్యక్రమంలో భాగంగా ప్రముఖుల చేతుల మీదుగా జాతీయ ప్రిన్సిపాల్ అవార్డ్ అందుకున్నారు.అనంతరం విద్యారంగంలో వస్తున్న నూతన ఆవిశ్కరణలు,ఏఐ ఇంటిగ్రేషన్ పై శిక్షణ తీసుకున్నారు.ఈ సందర్భంగా జనగామ కార్తీక్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో గత 36 సంవత్సరాలుగా ఉత్తమ విద్యా సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతంగా తీర్చిదిద్ది ఎదిగేలా చేసిన కృషిని గుర్తించి ప్రతిష్టాత్మకమైన సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు ఇవ్వడం గర్వకారణం అన్నారు.కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపల్ కృషితలు నేషనల్ అవార్డులు అందుకోవడం పట్ల ఆదర్శ విద్యా సంస్థల చైర్మెన్ కరుణాకర్ రావు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యావేత్తలు హర్ష వ్యక్తం చేసి ఘణంగా సన్మానించారు.

# మండల బిజెపిలో వర్గపోరు

కార్యకర్తల్లో క్రమశిక్షణ లోపం *నాయకుని వెంట ఆ నలుగురే

*ఇట్లా అయితే ఎట్లా పార్టీ పరిస్థితి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోబిజెపి వర్గపోరు కొట్టొచ్చినట్టు కనబడుతుంది. 25 గ్రామ పంచాయతీ లలో సగానికి సగం బూత్ కమిటీలు లేవు మండలంలో బిజెపి పార్టీ తరుపున అంగ బలం అర్ద బలం రాజకీయం మీద మంచి పట్టున్నా అనుభవం ఉన్నా నాయకులు లేరనే చెప్పాలి. కేంద్రంలో బలంగా ఉండి మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ లో పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో అంతో ఇంతో ఓట్లు సీట్లు సాంపదించిన ములుగు నియోజకవర్గం నుండి సరైన నాయకత్వం లేక మండలంలోబిజెపి పార్టీ డీల పడింది. అయిన ఊరికి ఒకే ఒక్కరే ఉన్నా మండలంలో వర్గపోరు తప్పటంలేదు. మండల అధ్యక్షుని వెంట ఆ నలుగురే వారు చెప్పిందే. వేదం అన్నట్లు నడుచుకుంటున్నారు. అందర్నీ కలుపుకొని పోయే పరిస్థితి కనపడటం లేదు ఏమైనా విభేదాలు ఉంటే పార్టీ కొరకు పక్కన పెట్టాలి. జిల్లా అధ్యక్షులు మండలానికి వచ్చిన ఏ ఒక్క బిజెపి కార్యకర్తకు తెలువదు సమన్వయం లేక ఎడబాటు తప్పడం లేదు ఏదో గ్రూపులో పెడతారు ఉన్నదే నలుగురు మండలంలో నాలుగు గ్రూపులు అంటే వర్గపోరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. మండలబిజెపి పార్టీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏలెత్తి చూపే సాహసం చేయలేరు కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన లబ్దిదారులకు అందించి పార్టీ బలోపేతం చేయవలసిన నాయకులు వీరి మధ్య సీనియర్ జూనియర్ వర్గాలని అంటూ కొట్లాడు కుంటున్నారని, మండల ప్రజలు వాబోతున్నారు. వర్గాలు ఇలానే కొనసాగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీకి పరభావం తప్పదని ప్రజలు చర్చించు కుంటున్నారు.

**మండలంలో పార్టీ బతికేది ఎలా..**

మండలంలో కొన్ని ఉనికి లేని పార్టీలు ప్రజల అవసరాలకు వారి దగ్గరకు వెల్లి వాళ్ళ సమస్యలు పరిష్కారం చూపుతామణి పార్టీలో ఓటు శాతం పెంచుకుంటున్నారు. అలాగే నిత్యం మండల ముఖ్య నాయకులు అందరిని కలుపుకొని వారి సమస్యలు పరిష్కారిస్తే ప్రజలు బిజెపి వైపు మరలవచ్చు జిల్లా అధ్యక్షుని చొరవతో మండల అధ్యక్షులు బాధ్యత తీసుకోని మనసులో ఏమైనా విభేదాలు ఉంటే పార్టీ కొరకు పక్కనపెట్టి వారి వద్దకు వెల్లి వారిని ఒప్పిచ్చి మెప్పిచ్చి అందరిని కలుపుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలి. పార్టీ సిద్దాంతాల కోసం కష్టపడాలి. అధికార విపక్షాల పార్టీ నాయకులు చేసున్న అక్రమాలపై అన్యాయాలపై అడ్డుకట్ట వెయ్యాలి. అధికార పార్టీ పై నిరసనలు ధర్నాలు ర్యాలీలు చెయ్యాలి నిత్యం ప్రజల్లో మమేకమై ఉండాలి జిల్లా అధ్యక్షులు ఏదైనా సమీక్షా పై పిలుపు నిస్తే అందరూ కలసి మెలసి ముందుకు రావాలి. 0త్వరలో స్థానిక ఎన్నికల సమరం నాటికీ జిల్లా పార్టీ అధిష్టానం మేరకు మండలంలో బీజేపీ పార్టీ నాయకులు వర్గపోరు లేకుండా ఒక్కటై పోరాడితే అధికార పార్టీకి చెమటలు పట్టొచ్చు మండలంలో 25 గ్రామ సర్పంచ్ లు 14 ఎంపిటిసి లు ఒక్క జెడ్పిటిసి లో బీజేపీ పార్టీకి సగానికి సగం స్థానాలు గెలిచె అవకాశం ఉన్నదని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం దేవస్థానం ఆధ్వర్యంలో నేటి ఉదయం 10:30 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ ఆదేశాల మేరకు మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మట్టి గణపతి విగ్రహాలను స్వీకరించాలని స్థానికులు, భక్తులను ఈ సందర్భంగా ఇఒ కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్,

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మండలం చింతగూడెం గ్రామ శివారులో ఆదివారం రాత్రి సమయంలో చిన్న వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగ ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న ఆర్ఐ గణేష్ రెవిన్యూ సిబ్బంది స్పందించి చింతగూడెం గ్రామానికి వెళ్లి స్థానికంగా విచారణ చేయగా అక్రమంగా ఇసుక రవాణా చేసిన సంబంధిత ట్రాక్టర్ యజమానులను గుర్తించి అక్రమంగా ఇసుక తరలించినందుకుగాను శాఖాపరమైన చర్యలు రెండు ట్రాక్టర్ లు ఒక ట్రాక్టర్ కు రెండు వేల రూపాయలు చలన కట్టించడం జరిగిందని ఆర్ఐ గణేష్ తెలిపారు.

## సివిల్ సప్లైస్ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా ప్రేమ్ కుమార్



ప్రజాపక్షం/చిట్యాల:చిట్యాల పౌర సరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జిగా సోమవారం బాధ్యతలు తీసుకున్న బందెల ప్రేమ్ కుమార్, చిట్యాల మండల కేంద్రంలో ఎంఎల్ఎస్ పాయింట్ ఎల్పిజి ఔట్లెట్ చిట్యాల గోదాం ఇన్చార్జిగా సోమవారం సంబంధించిన ఆఫీసులో తాసిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బందెల ప్రేమ్ కుమార్ కు బాధ్యతలు స్వీకరించా రు. చిట్యాలలో జూనియర్ అసిస్టెంట్ గా గత కొంతకాలం ఇక్కడ పని చేసిన గంగాధరి రాజు, బ దిలీపై హన్మకొండకు వెళ్లినట్లు తెలిపారు. బందెల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, నాకు అప్పగించిన బాధ్యతను బాధ్యతగా నిర్వర్తిస్తానని తెలిపారు.

# కెయు కూడలి వద్ద అన్నప్రసాద వితరణ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ హన్మకొండ జిల్లా కమిటీ అధ్వర్యములో అయ్యప్ప స్వామి వారి ఉత్తరా నక్షత్ర జన్మదినం సందర్భంగా కాకతీయ యూనివర్శిటీ కూడలి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 53వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ సోద కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి కంకటి సాగర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బయన సంతోష్ కుమార్, గంగారపు బాలరాజు, ఇసినభ్యులు జితేందర్, ప్రవీణ్, బాదవత్ బాలాజీ, సీహెచ్. బాస్కర్, అయ్యప్ప భక్తులు నర్సయ్య గురుస్వామి, చంద్రమౌళి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# ధర్మస్థలి ఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూరితో విచారణ జరిపించాలి

### అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నిరసన

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కర్నాటకలోని ధర్మస్థలి లో జరుగుతున్న సంఘటనలపై సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సాయంత్రం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాధ ఐద్వా రాష్ట్ర నాయకురాలు నలిగంటి రత్నమాల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు సి ఎల్ సి నాయకులు జయంత్ డిటిఎఫ్ నాయకులు ఉప్పలయ్య తదితరులు మాట్లాడుతూ సిట్ విచారణలో ధర్మస్థలి ప్రాంతంలో తను వందలాది శవాలను పాతిపెట్టాలని చెప్పిన శానిట శానిటరీ కార్మికుడు తన వాంగ్మూలాని వెనక్కి తీసుకోవడం ఇంకా ఆయనపై ఒత్తిడి కారణంగానే జరిగిందని వారు ఆరోపించారు .ఇది, అక్కడి బిజెపి ఎంపీ ప్రమేయంతోనే జరిగిందని వారు అన్నారు కేసును తప్పుదోవ పట్టించడానికి కార్మికుని అరెస్ట్ చేశారని వాస్తవానికి ఆ ప్రాంతంలో జరిగిన తవ్వకాల్లో మహిళల అస్థిపంజరాలు దొరికాయని అమ్మాయిలు .1979 వేదవల్లి సంఘటన నుండి 2014 వరకు ధర్మస్థల ఆలయ ప్రాంతంలో జరిగిన మహిళల హత్యల గురించి నిజాలు బయటపడితే ఆలయ పూజారిపై చర్యలు తప్పవనే భయం తోటే కేసును మూసేయాలని చూస్తున్నారని అన్నారు జి పి ఆర్ సాంకేతిక పరిణ పరిజ్ఞానంతో తవ్వకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఎస్ నాయకురాలు అనిత సైంటిఫిక్ స్టడీ ఫోరం నాయకులు చార్వాక పిడిఎస్‌యు, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిఎస్‌పి కో కన్వీనర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రజాపక్షం/హనుమకొండ : వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణీ కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంభించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ మండల అభివృద్ధికి కృషి

### బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి

ప్రజాపక్షం/చిట్యాల:చిట్యాల మండల అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులతో కలిసి మండలంలోని ప్రజా సమస్యలపై ముఖ్య కూడలి నుండి ర్యాలీగా స్థానిక తహసీల్దార్ ఇమామ్ బాబాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రం నుండి తరలించిన అంగన్వాడి సెంటర్ మళ్లీ చిట్యాలకు తీసుకురావాలని,నాపాక ఆలయానికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని, వరికోల్ పల్లి, కుమ్మరీ పల్లి రైతులకు చెందిన పట్టాలను వెంటనే అందించాలని, చిట్యాలలో మహిళల కోసం సురభి కాంప్లెక్స్ నిర్మించాలని, రైతు వేదిక దగ్గర శంకుస్థాపన చేసిన సురభి కాంప్లెక్స్ ను చౌరస్తాలో నిర్మించాలని, ఎస్బిఐ బ్యాంకు ను చిట్యాలకు తీసుకురావాలనీ, చి ట్యాల మండల కేంద్రానికి ఏర్పాటైన కోర్టును వెంటనే నిర్మించాలనీ, చిట్యాలలో ఐటిఐ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంజూరు చేయాలనీ తెలిపారు. ప్రభు త్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించి వైద్యులను నియమించాలిని, చిట్యాల మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి చేయని యెడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్, లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్, పెండెల రాజు ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శేషి, దేశెట్టి గోపాల్,మైదం శ్రీకాంత్, జగ్గయ్య, చెక్క నరసయ్య, సయ్యద్ గాలి ఫ్, మండల మొగిలి, గజనాల రవీందర్ శ్రీ పెళ్లి అనిల్ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.


### జిల్లాను ప్రగతిలో నడిపించిన రోహిత్‌సింగ్ పాత్ర ఎనలేనిది: కలెక్టర్

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రశంసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్‌లో బదిలీపై వెళ్తున్న రోహిత్‌సింగ్‌కు ఆత్మీయ వీడ్కోలు, అదే విధంగా నూతనంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన బెన్షాలోమ్‌కు అభినందన సభలను టీఎన్‌జీవో ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్‌సింగ్‌ను శాలువలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఆర్డీవో గోపి రాం, జిల్లా అధికారులు, టీజీవో, టీఎన్‌జీవో, అధ్యక్షులు, సెక్రటరీలు, రైస్ మిల్లర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రషీదా బేగం

ప్రజాపక్షం/మహాదేవపూర్;మండలకేంద్రంలోని ఉర్దూమీడియం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న రషీదా బేగం ఉర్దూ భాషలో అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీన జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా 202324 సంవత్సరానికి గాను ఉత్తమ అవార్డ్ అందించారు.ఈసందర్భంగా సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో రషీదా బేగం ఉపాధ్యాయురాలిగా అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా మండల విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం మండల విద్యాధికారి ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ఇచ్చే అవార్డులు ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో సేవలు అందిచడానికి ప్రేరకులుగా ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్కూల్ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు ఉపుషోత్తం రెడ్డి,అరిల్ కుమార్,రాజేందర్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

# గోశాల ఉత్పత్తులతో రైతుల పెట్టుబడిలు తగ్గుతాయి



ప్రజాపక్షం/రేగొండ :గోశాల ఉత్పత్తులతో వ్యవసాయ రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని ఎచ్ఎమ్‌టివి ప్రతి నిధి పల్లె రాములు అన్నారు. సోమవారం సిరికొండ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఏర్పాటు శివ కేశవ గోశాల సేవాసమితిని పల్లె రాములు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేగొండ మండల కేంద్రంలోని సేంద్రియ వ్యవసాయము అభివృద్ధి గురించి రైతులలో అవగాహన పెంచడానికి శివకేశవ గోశాల సేవాసమితి వారు చేస్తున్న చాలా గొప్ప దని ఇది రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని, గోశాల ఉత్పత్తులతో రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి, అదే విధంగా సేంద్రియంగా పండిన పంటలను తిన్న ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి గోశాల ఆధ్వర్యంలో చేస్తున్న ప్రయత్నానికి నావంతుగా సహకారం అందించగలనని ఈ సందర్భంగా రాములు నిర్వాహకులకు తెలియజేసినారు. ఇదే విధంగాసేంద్రియ వ్యవసాయం చేయు రైతులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్ కమలాకర్‌కు సన్మానం

ప్రజాపక్షం/రేగొండ :మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవ రెడ్డి సన్మానం చేశారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్లోని ఓ హాల్లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రలో మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తో కలిసి సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లందులో జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ల జనహిత పాదయాత్రలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జాడి రాంబాబు, బిసిసెల్ మండల కమిటీ అధ్యక్షుడు గద్దం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కుమ్మరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభ సమావేశం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రోజున మండల సమైక్య వివోఏల ఆధ్వర్యంలో గ్రామ మహిళలచే గ్రామీణ పేద నిర్మూలన మహాసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 202425 కి గాను మహిళా గ్రూపులకు అందించిన లావాదేవీలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పావుల వడ్డీ రుణాలను అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళసంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.



## యూరియా కోసం లైన్‌లో నిలబడ్డ రైతులు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం రోజున యూరియా లోడ్ లారీ రావడంతో సొసైటీ వద్ద రైతులు కిక్కిరిసి పోయారు. సొసైటీ నిర్వాహకులు పోలీసుల ఆధ్వర్యంలో రైతుల నుండి పట్టా పాసు బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని, ఒక్కొక్క రైతుకు రెండు యూరియా సంచులను అందించారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం రైతులకు యూరియా అందించే విషయంలో దృష్టి సారించిందన్నారు. ప్రతి ఒక్క రైతుకు యూరియా అందిస్తామని తెలిపారు.




## యాదగిరిగుట్ట నుండి జగదేవ్‌పూర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** యాదగిరి గుట్ట నుండి జగదేవ్‌పూర్‌కు నూతనంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా బస్సు సౌకర్యం కోసం ఎదురు చూసిన ఆయా గ్రామాల ప్రజల చిరకాల స్వప్నం సోమవారం సాకారమైంది. మండలంలో దౌలాపూర్, రాజాపేట మండలంలోని కొడ్డరేడ్డి చేరు గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు యాదగిరి గుట్ట డిపో మేనేజర్ మురళికృష్ణ ప్రత్యేక చోరవతో ఆర్టీసీ బస్సు ఉదయం ప్రారంభించారు. ఇటీవల దౌలాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరి మహేందర్, దూస గాంధీ, కేశమైన మహేందర్ యాదవ్‌లు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించిన వెంటనే స్పందించి బస్సును ప్రారంభించడం పట్ల వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రతి రోజు ఉదయం 7.00గంటలకు, సాయంత్రం 5 గంటలకు జగదేవ్‌పూర్ నుండి బస్సు ప్రారంభమవుతుందన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** రేషన్ డీలర్ల కమిషన్ను వెంటనే విడుదల చేయాలని వెల్దుర్తి మండల రేషన్ డీలర్ల సంఘం తాసిల్దార్ కార్యాలయంలో మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదు నెలల నుండి కమిషన్ రానందున రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 17200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ నుండి నెలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఆ తర్వాత జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలలు బియ్యం ప్రజలకు ప్రభుత్వం ఆదేశానుసారం ఉదయం ఏడు గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేశామని వారు తెలిపారు. కానీ ప్రభుత్వం గత ఐదు నెలలు గా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని వారు వాపోయారు. ఈనెల కమిషన్ ఆ నెల డీలర్ల



ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు కమిషన్ను ఒకేసారి విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

### టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు శంకర్‌దయాల్ చారి

**ప్రజాపక్షం/రామాయంపేట :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని ఆసంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌దయాల్ చారీ అన్నారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండల కేంద్రాల్లో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. రామాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. టీయూడబ్ల్యూజే ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయది, పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందన్నారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తే స్వాగతిస్తూనే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే డబుల్ బెడ్‌రూం రానివారికి ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు. త్వరలోనే జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీయూడబ్ల్యూజే ముందుండి పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ




సభ్యులు డిజి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించాలన్నారు. సోషల్‌మీడియా రాష్ట్ర కమిటి సభ్యులు, ఐజేయు సభ్యులు బుక్క అశోక్‌లు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులు హస్పటల్లో పనిచేస్తున్నాయని, అవసరం ఉన్నవారు సంప్రదిస్తూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రదాన కార్యదర్శి అంబటి సంతోష్, జిల్లా కోశాదికారి వూడెం దేవరాజు, సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, సీనియర్ నాయకులు మద్దెల సత్యనారాయణ, అమరేందర్‌రెడ్డి, పటేరి రాము, రాగిలింగం, కట్ట ప్రభాకర్, బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, రామారపు యాదగిరి, కర్రె నరేందర్, నారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలపై బిజెపి నాయకుల వినతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని సమస్యలపై సోమవారం బీజేపీ మండలాధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ సమక్షంలో వినతిపత్రాన్ని మండల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ్వంపేట పెద్దచెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లితండా, కొత్తపేట గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఇటీవల భారీ వర్షాలు రావడంతో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రధాన రహదారులు, కొన్ని ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, రైతు పంటలు సైతం నష్టం జరిగిందన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్నారు. రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డిప్యూటి తహశీల్దార్ షఫియోద్దిన్‌కు విన



తిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్‌రావు, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, అశోక్ సాదుల, మాజీ సర్పంచ్ గోప్యానాయక్, మండల ఉపాధ్యాక్షులు వినోద్, ప్రధాన కార్యదర్శిలు రాంరెడ్డి, రాజు, నాయకులు నర్సారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

### రేగోడ్ పోలీస్ స్టేషన్

# డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/రేగోడ్ :** మెదక్ జిల్లా రేగోడ్ పోలీస్ స్టేషన్ అకస్మాత్తుగా తనిఖి చేసిన డిఎస్పి ప్రసన్న కుమార్ అనంతరం రికార్టులు పరిశీలించారు పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఫిర్యాదురుల పట్ల మర్యాదగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రామలో సిఐ రేణుక ఎస్సై పోచయ్య సింబ్బంది ఉన్నారు.





## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన పురం మహేష్ ముదిరాజ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండల బిజెపి నాయకులు పురం మహేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామ్ చందర్ రావును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో స్థానిక బిజెపి నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు పురం మహేష్ కి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, సిద్ధిపేట జిల్లా కన్వీనర్ నరేందర్ చారి, మనోహరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు సాధు సత్యనారాయణ ముదిరాజ్ పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత నమోదు కార్యక్రమం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రోజున టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలానికి సంబంధించి గత కొద్ది రోజుల నుండి జర్నలిస్టులకు స్థలాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. టియుడబ్ల్యుజె జెఐజెయు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, డిజి శర్మ,రాష్ట్ర సోషల్ మీడియా మిన్పూర్ శ్రీనివాస్, ఐజేయు సభ్యులు అశోక్, బొందుగుల నాగరాజు, నిజాంపేట జర్నలిస్టులు ఎండి.అజ్గర్, జిడి చంద్రకాంత్ గౌడ్, నవీన్‌రెడ్డి, సిద్ధ రాములు, భైరవరెడ్డి, బాలరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతలను పెంచుతాయని ..పదోన్నతులు జీవనశైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. సోమవారం ఎఎస్ఐ అంజయ్య ఎస్ఐగా పదోన్నతి పొందటం, హెడ్‌కానిస్టేబుల్‌గా వెంకన్న పదోన్నతి పొందటంతో సిపి అనురాధ అభినందించారు. పదోన్నతులు పొందిన అంజయ్య, వెంకన్నలు సిపి అనురాధను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేయగా, సిపి అభినందించారు. సిపి అనురాధ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ ధరణికుమార్,పూర్ణచందర్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో

**ప్రజాపక్షం/రామాయంపేట :** యూరియా కోసం రైతులు రాస్తారోకో చేపట్టారు. సోమవారం మండల పరిదిలోని కోనాపూర్ గ్రామంలో రైతులు యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. గత కొద్ది రోజులుగా యూరియ కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో రామాయంపేటసిద్దిపేట రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

## సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా వంగరి నాగరాజు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా వంగరి నాగరాజు. ప్రధాన కార్యదర్శిగా షబాన తబుసం,కోశాధికారిగా జూలురి నాగబూషణం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రేషన్ డీలర్ల ఎన్నికుల నిర్వహించారు. జిల్లాలో ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయగా, 25న ఉప సంహరణ కార్యక్రమం ముగిసింది. జిల్లాలో 26 మండలాల రేషన్ డీలర్లు 686 మంది పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా బెజ్జంకి వెంకటేశం. రవీందర్. లక్ష్మారెడ్డి, పద్మనరేందర్, వజ్రకర్ నర్సింహారెడ్డి, తిరుపతి. లక్ష్మ ణ్ సాయిలు, రమేశ్, చంద్రం. రమేశ్ తదితరులు వ్యవహరించారు. రేషన్ డీలర్లు తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

## హుస్నాబాద్‌లో బిసి మండల్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మండల్ కమిషన్ నిర్మాత బిసి మండల్ 107వ జయంతి వేడుకలను బిసి ఐఖ్యవేదిక అధ్వర్యంలో సోమవారం హుస్నాబాద్‌లో పట్టణంలోని అక్కన్నపేట చౌరస్తాలో అయన అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి పాల్గొన్ని మాట్లాడుతూ 1990 లో మండల కమిషన్ వ్యతిరేకించిన బిజెపి పార్టీ అనాడు కేంద్ర ప్రభుత్వ పాలనలో బిసి 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించిందన్నారు. హుస్నాబాద్ జెఏసి కో కన్వీనర్ మేకల మీరన్న యాదవ్ మాట్లాడుతూ బీసీ మండల్ రెండవ జాతీయ కమిషన్ చైర్మెన్‌గా దేశ వ్యాప్తంగా ఉన్న 3743 బిసి కులాల సామాజిక విద్య, అర్థిక, రాజకీయ పరిస్థితిలను అద్యయనం చేసి బిసి సమగ్ర న్యాం చేయాలని డిమాండ్ చేశారు. బి సి నాయకులు అక్కు శ్రీనివాస్, వెంకటమల్లు, లక్ష్మ న్‌గౌడు, వల్లపు రాజు, ముక్కెర సంపత్, శ్రీనివాస్ గౌడు,హరిబాబుబొమ్మగాని, రవింద్ర చారి, తో పాటు బి సీ నాయకులు పాల్గోన్నారు.

## జెపిపి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ దిష్టి బొమ్మదగ్ధం

**ప్రజాపక్షం/బెజ్జంకి :** ఉమ్మిడి కరీంనగర్ జిల్లాలో దొంగ ఓట్లు వేయడం వేయడం వల్లే ఎంపీగా బండి సంజయ్ గెలుపొందాడని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడటం కరీంనగర్ జిల్లా ప్రజలను అవహేళన చేయడమేనిని బీజేపి నాయకులు సాన వేణు అన్నారు. చొప్పదండిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాహిత యాత్రలో మహేష్ గౌడ్ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపి మండల సమితి అధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో బుర్ర మల్లేశం,కొత్తపేట రాంచంద్రం,సంగ రవి,గంప రవి కుమార్,బుర్ర కిషన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సోమవారం సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతి బా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి వంటశాల, వంట సామాగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు చదువు పురోగతి అధ్యాపకులు హాజరు రిజిస్టర్లు వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం ,శుద్దమైన త్రాగునీటిని అందించాలని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి రోజు వంటగది, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లు , శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫాల్ ధనరాజ్, ఉపాధ్యాయులు సంబందిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## సామాజిక విద్యావేత్తను పరామర్శించిన కొండల్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సామాజిక విద్యావేత్త దుబ్బుడు తిరుమలరెడ్డి తల్లి దుబ్బుడు కౌసల్య దశదినకర్మ సంతాప కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా విప్ లీడర్, ఉమ్మడి మద్దూరు మండల తాజామాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి దుబ్బుడు కౌసల్య సంతాప కార్యక్రమంలో పాల్గొని మృతురాలికి సంతాపం తెలిపారు. సామాజిక విద్యావేత్త దుబ్బుడు తిరుమలరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గిరి కొండల్ రెడ్డితో పాటుగా డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిష్టయ్య,ఎక్సైజ్ సిఐ మల్లేశం, ఆర్టీసి సత్యం, సార భాస్కర్, ఎస్.రాంరెడ్డి, నాచగోని బిక్షపతి, రాజలింగంలు పాల్గొని కౌసల్య నివాళులు అర్పించారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించి.. శనివారంలోగా వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో కార్యక్రమంలో వివిధ సమస్యలపై 281 ఆర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు ఏంతో విశ్వాసం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా వివిధ శాఖలకు అందిన ఆర్జీలను ఆయాశాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోపు వివరాలను అందచేయాలని ఆదేశించారు. ఆనంతరం పోస్టాఫీసు ద్వారా ముఖ గుర్తింపు పద్దతి ద్వారా పింఛన్లు పంపిణీ కోసం ఉపయోగించేందుకు డిఆర్‌డిఎ ద్వారా స్మార్ట్ ఫోన్లను జిల్లాలో బ్రాంచ్ పోస్టుమార్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్‌ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత తీర్చాలి



**ప్రజాపక్షం/చేర్యాల :** తెలంగాణలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో చేర్యాల రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపికి ఎనమిది మంది ఎంపీలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికి రైతులకు ఎరువుల కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్‌రెడ్డి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు యూరియా బస్తాల కోట తగ్గించి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 4.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు ఎరువులు, యూరియా కోసం రోజుల తరబడి వేచి చూస్తున్న రైతుల బాధలు కేంద్ర ప్రభుత్వంకు అర్థం కావడం లేదని విమర్శించారు.రైతే రాజు అని చెప్పి ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.సమాయానికి పంట పొలాలకు ఎరువులు, యూరియా వెయ్యకపోతే రైతులకు తీవ్ర నష్టాలు వస్తాయన్నారు.ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఎరువులు, యూరియా, విత్తనాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, గుడెపు సుదర్శన్, బీర్ల శ్రీనివాస్, అమరగొండ నరసింహులు, కిషన్, రాజయ్య, మల్లేశం, కనకయ్య, రమేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రియల్ ఎస్టేట్ వ్యాపారానికి స్వర్గ దామం పటాన్‌చెరు

### శాసన సభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :** రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్‌చెరు నియోజకవర్గం రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గదామంగా మారిందని పేద, మధ్యతరగతి నుండి సంపన్న వర్గాల ప్రజల అవసరాకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో జెసి కన్‌స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో 4.7 ఎకరాల్లో నూతనంగా చేపట్టనున్న లావెండర్స్ స్కై హై రైజ్ అపార్ట్‌మెంట్స్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాలుష్యానికి చిరునామాగా ఉండే పటాన్చెరు నేడురియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రాజక్టులు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపిటిసి నీనా చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కాశి రెడ్డి ,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి సంస్థ ఎండి గోపిచౌదరి తదితరులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ ఖతం

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సిర్గాపూర్ లోబిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో రైతుల ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో రోడ్లమీద తిరిగే పరిస్థితి లేదు అలవి గాని హామీలు ఇచ్చి గద్దెనెకిన కాంగ్రెస్ పార్టీ పాలన చేతకాక గాలికి వదిలేసింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. బోకష్ మాటాలతో బోకస్ పాలనలో తెలంగాణ వెనుక బడుతుందన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ వస్తేనే తమ బతుకులు బాటుంటాయని అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లి రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.

## బందారం గ్రామంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలి



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక మండలం బందారం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బందారం గ్రామంలో గల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పలువురు గ్రామస్తులు అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఔటర్‌రింగ్ రోడ్డు కోసం వేసిన రోడ్డు అసంపూర్తిగా నిలిచిపోయిందని దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామానికి సాగునీటి కాలువ మధ్యలో నిలిచిపోయిందని దానిని పూర్తి చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ భూమి ఉందని అందులోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆ భూమిలో కనీస వసతులు కల్పించాలన్నారు.బందారం నుంచి కోనాయిపల్లి, దర్గా వరకు మంజూరైన బీటీ రోడ్డును పూర్తి చేయాలన్నారు.